www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

**రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ.**



3

హైదరాబాద్ | సంపుటి : 02 | సంచిక : 30 | గురువారం | 12 - 06 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

### యువకుడిది తప్పే.. అధికారుల చర్యను

# ఖండించిన భారత్

### భారతీయుడిపై అమెరికాలో దురుసు ప్రవర్తన
### వైరల్ వీడియోపై భారత్ స్పందన



తొలిఅడుగు, న్యూఢిల్లీ : అమెరికాలో ని నెవార్క్ విమానాశ్ర యంలో ఇటీవల ఒక భారతీయ యువకుడి పట్ల అక్కడి భద్రతాధికా రులు వ్యవహరించిన తీరు విమర్శలకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో దుమారం రేగింది. తాజాగా ఈ ఉదంతంపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ

2లో..

### 11 మంది చావుకు ఆర్సీబీనే కారణం..


# కోర్టులో షాకింగ్ ట్విస్ట్!

### ఈ ఉదంతంపై కర్ణాటక హైకోర్టులో విచారణ సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం సీరియస్



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్-2025 ముగిసినా ఇంకా ఆర్సీబీ గురించి అంతా మాట్లాడు కుంటూనే ఉన్నారు. తొలి సారి విజేతగా నిలవడంతో కోహ్లీ జట్టును అంతా ప్రశ ంసల్లో ముంచెస్తు న్నారు. అయితే విక్టరీ పరేడ్ విషయంలో మాత్రం భారీగా విమర్శ లు మూటగట్టుకుంటోంది ఆ ఫ్రాంచైజీ. హడావుడిగా సెలబ్రేషన్స్

2లో..



# మోదీ కేబినెట్ కీలక నిర్ణయం

తొలిఅడుగు, న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన రెండు ముఖ్యమైన డబ్లింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులకు మొత్తం రూ.6,405 కోట్లు ఖర్చు చేసేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది రైల్వేల కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా సరుకు రవాణా, ప్రయాణీకుల రవాణా సామర్థ్యాన్ని

2లో..

## కేసీఆర్ ఫ్యామిలీకి

# నో ఎంట్రీ



- నేను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామిలీకి కాంగ్రెస్‌లోకి ఎంట్రీ ఉండదు
- తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ కుటుంబమే ప్రధాన శత్రువులు
- సీఎం రేవంత్ రెడ్డి!



మాజీ సీఎం కేసీఆర్ ఫ్యామిలీపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేసీఆర్ కుటుంబమే తెలంగాణకు ప్రధాన శత్రువులని కేసీఆర్ చుట్టూ దయ్యాలున్నాయన్న కవితే ఇవాళ ఆయన వెంట కమిషన్ విచారణకు వెళ్లిందని సీఎం ఎద్దేవా చేశారు.

తొలిఅడుగు, ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగిసింది. కొత్త మంత్రులపై శాఖల కేటాయింపుపై సీఎం స్పష్టత ఇచ్చారు. తన దగ్గర ఉన్న శాఖలను కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు.బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో కొన్ని నెలల వరకు మంత్రి పదవులు ఇవ్వలేదని, ఇచ్చినప్పటికీ శాఖలను కేటాయించ లేదన్నారు. తాను మాత్రం రెండు మూడు రోజులకే శాఖలను కేటాయించినట్లు చెప్పారు.అలాగే కేసీఆర్ కుటుంబంపై సీఎం పలు కీలక వ్యాఖ్యలు చేశారు.తెలంగాణకు కేసీఆర్ కుటుంబ సభ్యులే శత్రు వులని, తాను ఉన్నంత వరకు కేసీఆర్ ఫ్యామి లీకి కాంగ్రెస్‌లోకి ఎం ట్రీ లేదని కామెంట్స్ చేశారు. కులగణన సమయంలో కేసీఆర్, హరీష్ రావు,కేటీఆర్, కిషన్ రెడ్డి అందరి నివాసాలకు ప్రత్యేకంగా వెళ్లి వివరాలు స్వీకరించాలని హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రత్యేకంగా సూచించినట్లు తెలిపారు. కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి, హరీష్ రావు సర్వేలో వివరాలు పంచు కోలేదన్నారు. కాళేశ్వరంలో ఏం జరిగింది, కాళేశ్వరంపై తనకు ఉన్న అభిప్రాయాలను రెండు మూడు రోజుల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరిస్తానని ముఖ్యమంత్రి

2లో..

### టన్నెల్ పనుల

# పునరుద్ధరణ



తొలిఅడుగు, హైదరాబాద్ : దేశంలో అతి పెద్ద సొరంగ మార్గపు ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ ప్రాజెక్టు నిర్మాణ పనులు జూలై నెలాఖరు నుంచి ప్రారంభం కానున్నాయి.. ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి కేంద్ర రక్షణ శాఖ సహకారం తీసుకుంటుంది తెలంగాణ ప్రభుత్వం.. మొత్తం 44 కిలోమీటర్ల టన్నల్ లో 35 కి.మీ పూర్తికాగా గత

### కాళేశ్వరంపై ముగిసిన

# న్యాయ విచారణ



2లో..

తొలిఅడుగు, హైదరాబాద్ : కాళేశ్వరంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. కేసీఆర్‌ను వన్ టు వన్ విచారించిన జస్టిస్

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్య

### తెలంగాణ సర్కారు బడుల్లో ప్రీ ప్రైమరీ తరగతులు



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లోనూ ఇకపై ప్రీ ప్రైమరీ విద్యను అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల నిర్వహణకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచే ప్రవేశాలు కల్పిస్తున్నారు. అయితే, ప్రైవేటు పాఠశాలల్లో మాత్రం మూడేళ్ల వయసు నుంచే నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వంటి ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో చాలామంది తల్లిదండ్రులు తమ

2లో..

### కొత్త మంత్రులు వివేక్, లక్ష్మణ్, శ్రీహరికి

# శాఖలు ఖరారు చేసిన సీఎం రేవంత్

### తెలంగాణలో కొత్తగా నియమితులైన ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపు



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు నూతన మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం శాఖలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కేటాయించిన శాఖల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల బాధ్యతలు అప్పగించారు. గడ్డం వివేక్‌కు కార్మిక శాఖతో పాటు గనులు, భూగర్భ వనరుల శాఖలను కేటాయించారు. వాకిటి శ్రీహరికి క్రీడలు, యువజన సర్వీసులు, పశుసంవర్ధక శాఖల బాధ్యతలను ముఖ్యమంత్రి అప్పగించారు. ఈ తాజా విస్తరణతో తెలంగాణ క్యాబినెట్‌లోని మంత్రుల సంఖ్య 15కు చేరింది. ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖలలో ఎలాంటి మార్పులు చేయకుండా, ముఖ్యమంత్రి తన వద్ద ఉన్న శాఖలనే కొత్తగా నియమితులైన మంత్రులకు కేటాయించడం గమనార్హం.

# యువకుడిది తప్పే.. అధికారుల చర్యను ఖండించిన భారత్

మొదటిపేజీ తరువాయి

స్పందించింది. సదరు యువకుడు నిబంధనలకు విరుద్ధంగా, సరైన వీసా లేకుండా అక్రమంగా అమెరికా వెళ్ళాడని, అతని ప్రవర్తన కూడా సరిగా లేదని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. విదేశాంగ శాఖ వర్గాల కథనం ప్రకారం, హర్యానాకు చెందిన ఈ యువకుడి ప్రవర్తన ప్రయాణ సమయంలో ఆమోదయోగ్యంగా లేదని తెలిసింది. "ఆ యువకుడు తప్పు చేశాడు. సరైన పత్రాలు లేకుండా అక్రమంగా అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోకి ప్రవేశించాడు. అతని ఆరోగ్యం కుదుటపడిన తర్వాత, అతడిని తిరిగి భారతదేశానికి పంపిం చడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ విషయమై అమెరికా అధికా రులతో సంప్రదింపులు జరుపుతున్నాం" అని ఎంఈఏ వర్గాలు పేర్కొన్నాయి. అయితే, యువకుడు అక్రమంగా ప్రవేశించి ఉండవచ్చని అంగీకరిస్తూనే, భద్రతా సిబ్బంది అతనిపై వ్యవహరించిన తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. యువకుడిని నేలపై పడేసి, చేతులను వెనక్కి విరిచి కట్టేసిన దృశ్యాలు తీవ్ర ఆందోళన కలిగించాయి. ఇటువంటి చర్యలు ఆమోదయోగ్యం కావని భారత్ స్పష్టం చేసింది. అక్రమ వలసదారుల విషయంలో అమెరికా కఠినంగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. గతంలో ట్రంప్ పరిపాలన నుంచి ఈ వైఖరి మరింత కఠినతరమైంది. అనేక మంది అక్రమ వలసదారులను, వారిలో భారతీయులతో సహా, పలువురిని స్వదేశాలకు తిప్పి పంపించారు. ఈ నేపథ్యంలో, పౌరులు సరైన పత్రాలు లేకుండా విదేశాలకు వెళ్లవద్దని భారత ప్రభుత్వం పదేపదే హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంది. అయినప్పటికీ,

# 11 మంది చావుకు ఆర్సీబీనే కారణం.. కోర్టులో షాకింగ్ ట్విస్ట్!

నిర్వహించడం ఏంటంటూ చాలా మంది ఎక్స్‌పర్ట్స్, నెటిజన్స్ ఆ ఫ్రాంచైజీని ఏకిపారేస్తున్నారు. ఈ ఉదంతంపై కర్ణాటక హైకోర్టులో విచారణ సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం సీరియస్ అయింది. విక్టరీ పరేడ్ సమయంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోయారని.. ఈ చావులకు ముమ్మాటికీ ఆర్సీబీదే బాధ్యత అని రాష్ట్ర సర్కారు తరఫున వాదించిన అడ్వకేట్ జనరల్ శశికిరణ్ శెట్టి అన్నారు.

**- మొత్తం ప్రపంచాన్ని పిలిచారు..**

బెంగళూరు తొక్కిసలాట ఘటనకు పూర్తి బాధ్యత ఆర్సీబీ, భారత క్రికెట్ బోర్డులదేనని అడ్వకేట్ జనరల్ శశికిరణ్ శెట్టి ఆరోపించారు. చిన్నస్వామి స్టేడియం గేట్ల నిర్వహణ, ఈవెంట్‌కు సంబంధించిన టికెట్ల మేనేజ్‌మెంట్ విషయంలో ఆర్సీబీ-బీసీసీఐ మధ్య ఒప్పందం ఉందన్నారు. విక్టరీ పరేడ్‌కు అభిమానులు భారీగా తరలిరావాలని సోషల్ మీడియాతో పాటు పలు మాధ్యమాల్లో ఆర్సీబీ విపరీతంగా ప్రచారం చేసిందన్నారు శశికిరణ్. మొత్తం ప్రపంచం స్టేడియానికి రావాలి అన్నట్లుగా వాళ్లు వ్యవహరించారని ఆయన చెప్పారు.

# మోదీ కేబినెట్ కీలక నిర్ణయం

పెంచుతుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

మొదటి ప్రాజెక్ట్ జార్ఖండ్‌లోని కోడెర్మా మరియు బర్కకానా మధ్య 133 కి.మీ పొడవైన రైల్వే లైన్ డబ్లింగ్‌కు సంబంధించినది. ఈ విభాగం రాష్ట్రంలోని ప్రధాన బొగ్గు ఉత్పత్తి ప్రాంతాల గుండా వెళుతుంది. పాట్నా-రాంచీ మధ్య అతి తక్కువ, అత్యంత సమర్థవంతమైన రైలు కనెక్టివిటీని అందిస్తుంది. ఈ మార్గం గూడ్స్-ప్యాసింజర్ రైళ్లకు వ్యూహాత్మకంగా చాలా ముఖ్యమైనది. కర్ణాటకలోని బళ్లారి-చిక్‌జాజూర్ రైల్వే డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ళ్లారి-చిక్‌జాజూర్ మధ్య 185 కి.మీ పొడవైన రైల్వే సెక్షన్‌ను రెట్టింపు చేయడం రెండవ ప్రాజెక్టు అని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ రైల్వే లైన్ కర్ణాటకలోని బళ్లారి-చిత్రదుర్గ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుండా వెళుతుంది. ఈ ప్రాంతాలు ఖనిజ వనరులతో సమృద్ధిగా ఉన్నాయి. దీని కారణంగా ఈ మార్గం పారిశ్రామిక దృక్కోణం నుండి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో 19 స్టేషన్లు, 29 పెద్ద వంతెనలు మరియు 230 చిన్న వంతెనలు ఉంటాయి. 470 గ్రామాలు, 13 లక్షల మంది ప్రజలు కనెక్టివిటీని పొందుతారు.

ఈ రెండు ప్రాజెక్టులు భారత రైల్వేల కార్యాచరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ మల్టీ-ట్రాకింగ్ ప్రతిపాదనలు రైల్వే నెట్‌వర్క్‌లో రద్దీని తగ్గించడమే కాకుండా, సేవా విశ్వసనీయత, సమయపాలనను మెరుగుపరుస్తాయని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ అభివృద్ధి, స్వావలంబనను ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూ ఇండియా దార్శనికతకు అనుగుణంగా ఉన్నాయన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్య

మొదటిపేజీ తరువాయి

పిల్లలకు చిన్న వయసులోనే పునాది విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రైవేటు కాన్వెంట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ పరిణామం ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గడానికి ఒక కారణంగా ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా శిశు విద్యను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం సంకల్పించింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 210 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారులకు (డీఈవోలకు) స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

# కేసీఆర్ ఫ్యామిలీకి నో ఎంట్రీ

మొదటిపేజీ తరువాయి

తెలిపారు.కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై కూడా ముఖ్యమంత్రి విరుచుకుపడ్డారు.రాష్ట్రానికి అడ్డుపడుతుంది కిషన్ రెడ్డే అంటూ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక ప్రాజెక్టు కూడా తీసుకురాలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కిషన్ రెడ్డి ముందుకు వస్తే వారితో కలిసి వెళ్లేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డితో సమీక్ష చేసేందుకు రెఢీగా ఉన్నట్లు తెలిపారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఏ రోజైనా తెలంగాణ ప్రాజెక్టులపై కిషన్ రెడ్డి నివేదిక ఇచ్చారా కనీసం తెలంగాణకు ప్రాజెక్టు ఇవ్వాలని డిమాండ్ చేశారా అని ప్రశ్నించారు.కేంద్ర కేబినెట్‌లో తెలంగాణ అంశాలను ఎప్పుడైనా కేంద్రమంత్రి ప్రస్తావించారా అంటూ నిలదీశారు.నిర్మల సీతారామన్ చెన్నైకు మెట్రో తీసుకువెళ్లారని ప్రహ్లాద్ కర్ణాటకకు మెట్రో తీసుకెళ్లారని తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఏమీ తీసుకురాలేదని మండి పడ్డారు.తెలంగాణలో ప్రతీ అభివృద్ధి కార్యక్రమానికి కిషన్ రెడ్డి అడ్డుగా ఉన్నారన్నారు.తెలంగాణ మంత్రివర్గం విస్తరణలో సామాజిక న్యాయం పాటించామని 55 శాతం మేరకు ఇప్పటికే పదవులు కేయించామన్నారు.నక్సలిజానికి అంతం ఉండదని సామాజిక అసమానతలు ఉన్నంత వరకు నక్సలిజం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# టన్నెల్ పనుల పునరుద్ధరణ

మొదటిపేజీ తరువాయి

ఫిబ్రవరిలో టన్నల్లో కొంత భాగం కూలిపోవడంతో ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయి.. టన్నెల్ నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం వచ్చే రెండేళ్లలో మిగిలిన 9 కిలోమీటర్ల సొరంగ మార్గం పూర్తి చేయడానికి రక్షణ శాఖ సహకారం కోరింది తెలంగాణ ప్రభుత్వం..ఈమేరకు ఢిల్లీలో రక్షణ శాఖ అధికారులను తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ,అధికారులు కలిశారు. సొరంగం పూర్తి చేయడానికి ఆర్మీ,ఎయిర్ ఫోర్స్ సహకారం ఇవ్వాలని రక్షణ శాఖ అధికారులను కోరారు..దీనికి అంగీకరించిన రక్షణ శాఖ అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చారు. సొరంగం పూర్తి చేయాలంటే అక్కడున్న భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి ఏ విధంగా ప్రాజెక్టు ముందుకు తీసుకెళ్లాలో ముందస్తుగా ఒక ఆధునిక సర్వేను ప్రభుత్వం నిర్వహించనుంది..అందుకోసం జులై 12న ఎలక్ట్రో మాగ్నాటిక్ సర్వే ను నిర్వహించనున్నారు..డెన్మార్క్ నుంచి అత్యాధునిక ఎలక్ట్రో మాగ్నాటిక్ సర్వే పరికరాలను అద్దె విధానంలో తీసుకుని.. సొరంగ మార్గం మొత్తం 44 కి.మీ భూ పైనుంచే భూమి లోపల 1కి.మీ వరకు అన్ని విషయాలు తెలుసుకునేలా ఆర్మీ హెలికాప్టర్ ద్వారా ఎలక్ట్రో మాగ్నాటిక్ పరికరాలను అమర్చి సర్వే జరపనున్నారు.. భూమి పై నుంచి తక్కువ ఎత్తులో ఎగిరే ఆర్మీ హెలికాప్టర్ కు 42 మీటర్ల దిగువన 26 మీటర్ల వ్యాసార్థంలో ట్రాన్స్ మీటర్ లూప్ , మాగ్నెటో మీటర్,రిసీవర్ లూప్ ద్వారా భూమి లోపల ఒక కి.మీ వరకు ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో తెలుసుకోవచ్చు.. ఇందుకోసం వైమానిక దళ హెలికాప్టర్లు, పవన్ హన్స్ హెలికాప్టర్ల సాయాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది.. భూ లోపలి పొరలు, నీటి ధారలు,భూ పరిస్థితులను తెలుసుకునేలా ఈ సర్వే ఉంటుంది..ఈ సర్వే వల్ల సొరంగం వాస్తవ పరిస్థితి తెలుసుకోవచ్చు.శ్రీశైలం పులుల సంరక్షణ కేంద్రంగా ఉన్నందున హెలికాప్టర్ సర్వే చేసి తదుపరి పనులు మొదలు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# కాళేశ్వరంపై ముగిసిన న్యాయ విచారణ

మొదటిపేజీ తరువాయి

పీసీ ఘోష్ కమిషన్.. పలు కీలక వివరాలను అడిగి తెలుసుకుంది. మధ్యాహ్నం 12గంటలకు మొదలైన కేసీఆర్ విచారణ.. 50 నిమిషాల పాటు కొనసాగింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్‌కు కమిషన్ పలు కీలక ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. విచారణ అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. కారు డోరులో నిలబడి.. కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేశారు. నేరుగా హైదరాదాద్ లోని బీఆర్కే భవన్ నుంచి ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌కు కేసీఆర్ పయనమయ్యారు. కాగా.. కోర్టు హాల్‌లో కేవలం ముగ్గురికే అనుమతిచ్చిన కమిషన్.. మాజీమంత్రులు, ఎమ్మెల్యేలను బయటకు పంపించారు. కోర్టు హాల్‌లో కేవలం ముగ్గురికి మాత్రమే అనుమతించింది. విచారణలో జస్టిస్ ఘోష్, కమిషన్ కార్యదర్శి మురళీధర్ కలిసి కేసీఆర్‌ను ప్రశ్నించారు.

**- బీఆర్‌కే భవన్‌లో విచారణకు హాజరైన రెండో మాజీ సీఎంగా కేసీఆర్**

కాగా.. బీఆర్‌కే భవన్‌లో విచారణకు హాజరైన రెండో మాజీ సీఎంగా కేసీఆర్ నిలిచారు. గతంలో జస్టిస్ శ్రీరాములు కమిషన్ ముందు దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హాజరయ్యారు. మల్లెల బాజ్జీపై హత్యాయత్నం కేసులో విచారణను ఎదుర్కొన్నారు ఎన్టీఆర్.. మాజీ సీఎం హోదాలో ఎన్టీఆర్ తర్వాత భవన్‌లో న్యాయవిచారణ ఎదుర్కొన్న రెండో సీఎంగా కేసీఆర్ నిలిచారు. మొదట ఓపెన్ కోర్టులో కేసీఆర్ బహిరంగ విచారణ జరుగుతుందని అంతా భావించినా ఆరోగ్యరీత్యా వన్ టు వన్ విచారణ కోరారు కేసీఆర్. ఆయన విజ్ఞప్తిని అంగీకరించిన జస్టిస్ ఘోష్ కమిషన్ కేసీఆర్‌తో పాటు లోపలికి 9 మందికి అనుమతించింది. అయితే, చివరగా హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, పద్మా రావు గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలకు లోపలికి అనుమతించారు.

**- కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు..**

ఇక, కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు వర్కింగ్ ప్రెసిడెంట్. కాళేశ్వరం తెలంగాణలో కాకుండా.. ఇంకెక్కడ కట్టినా కేసీఆర్‌కు అత్యున్నత పురస్కారం దక్కేదన్నారు కేటీఆర్. చిల్లర రాజకీయాలు చేసే పార్టీలు ఉన్నచోట కాకుండా, ఇంకెక్కడైనా కడితే.. గొప్ప గౌరవం దక్కేదన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చేందుకు ప్రయత్నించిన కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు రాజకీయకుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కమిషన్ విచారణలో నిజాలన్నీ నిగ్గుతేలుతాయన్న కేటీఆర్.. ఈ పార్టీలకు ప్రజలకు తగిన బుద్ధి చెబుతాయని స్పష్టం చేశారు. మొత్తానికి కాళేశ్వరం కమిషన్ విచారణలో చివరి ఘట్టం ముగిసినట్టు కనిపిస్తోంది. ఇప్పటి వరకు 114 మందిని విచారించిన కమిషన్ 115వ వ్యక్తిగా కేసీఆర్‌ను ప్రశ్నించింది. ప్పటికే హరీష్ రావు, ఈటలను విచారించిన కమిషన్ .. కేసీఆర్‌ను కూడా విచారించడంతో జస్టిస్ ఘోష్ కమిషన్ టాస్క్ కంప్లీట్ అయినట్టు తెలుస్తోంది. జులై నెలాఖరుతో గడువు ముగుస్తుండటంతో.. ఇక కమిషన్ కమిషన్ తుది నివేదిక ఇచ్చే అవకాశం ఉంది.

**- టైమ్ అంటే టైమే..**

కరెక్టుగా 11గంటలకు బీఆర్‌కే భవన్‌కు చేరుకున్నారు కేసీఆర్.. పదిగంటల తర్వాత ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రం నుంచి బయల్దేరిని కేసీఆర్ భారీ కాన్వాయ్‌గా హైదరాబాద్ బయలు దేరగా, ఆయనకు మద్దతుగా గులాబీ దండు వెంట నడిచి ంది. 12గంటలకు విచారణ ప్రారంభం కాగా సరిగ్గా ఒక గంటల తర్వాత బీఆర్కే భవన్ వెలుపలకు వచ్చారు. ఇక, కేసీఆర్ విచారణ సందర్భంగా ఆసక్తికర పరిణామం జరిగింది. ఇటీవల తండ్రికి లేఖరాసి వివాదం రేపిన ఎమ్మెల్సీ కవిత తొలిసారిగా కేసీఆర్‌ను కలిశారు. భర్తతో కలిసి ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కి వెళ్లిన ఎమ్మెల్సీ కవిత కేసీఆర్‌ను కలిశారు. ఇప్పటికే కేసీఆర్‌కి నోటీసులు నిరసిస్తూ ఇందిరాపార్క్ దగ్గర ధర్నాచేసిన కవిత.. ఇవాళ ఫామ్‌హౌస్‌కి వెళ్లి కేసీఆర్‌ను కలవడం ఆసక్తి రేపుతోంది.

# బాల్యాన్ని ఇటుక బట్టీల్లో కాల్చవద్దు !

తొలిఅడుగు, డెస్క్ : అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్వచనం ప్రకారం, బాలల్ని ఉపాధులు లేదా ఉద్యోగాల ఉచ్చులో బంధించి వారి బాల్యాన్ని, శక్తియుక్తులను, గౌరవాన్ని, సంపూర్ణ ఎదుగుదలను, శారీరక మానసిక ఆరోగ్యాన్ని హరింపజేసే లేదా నలిపి వేసే ప్రయత్నాలను బాల కార్మిక వ్యవస్థ అని అంటాం. అంతర్జాతీయ, జాతీయ చట్టాలు, నియమనిబంధనలకు వ్యతిరేకంగా పిల్లలను (5 నుంచి 17 ఏండ్ల లోపు) కార్మికులుగా మార్చి వారి బంగారు భవితను బుగ్గిపాలు చేయడాన్ని బాల కార్మిక దురాచారం అని అర్థం చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా నేటికీ 160 మిలియన్ల బాల కార్మికుల బతుకులు ఉపాధుల పేరుతో బుగ్గిపాలు అవుతున్నాయి. వీరిలో వయస్సు 5 - 11 ఏండ్ల లోపు ఉన్న బాలలు 48 శాతం, 12 - 14 ఏండ్ల వారు 28 శాతం, 15 - 17 ఏండ్ల లోపు పిల్లలు 24 శాతం ఉండడం గమనించారు. ఆఫ్రికాలో 20 శాతం బాలలు, ఏసియా పసిపిక్‌లో 7 శాతం, అమెరికన్లు 11 శాతం, యూరోప్-సెంట్రల్ ఆసియాలో 4 శాతం, అరబ్ ప్రాంతాల్లో 3 శాతం బాల కార్మికులు నమోదు అవుతున్నారు. ప్రపంచ బాల కార్మికుల్లో దాదాపు 56 శాతం మధ్య ఆదాయ దేశాల్లోనే ఉండడం ఆశ్చర్యంగా ఉన్నది. బాల కార్మిక వ్యవస్థను రూపు మాపడంలో భారత్ కొంత ప్రగతిని సాధించినప్పటికీ మరింత దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం ఏర్పడుతున్నది. 2011 వివరాల ప్రకారం, 5 - 14 ఏండ్ల లోపు బాల కార్మికులు 43.53 లక్షల ఉన్నారని, 2001లో వీరి సంఖ్య 1.26 కోట్లు ఉండేదని గమనించాలి. పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక-ఆర్థిక సమస్యలతో బాల కార్మిక వ్యవస్థ ప్రధానంగా ముడిపడి ఉంటుంది. భారత బాల కార్మికులు అధికంగా వ్యవసాయం, నిర్మాణ రంగం, ఇటుక బట్టీలు, బాణాసంచా తయారీ కేంద్రాలు, కార్పెట్ పరిశ్రమ, మైనింగ్, రెస్టారెంట్లు లాంటి రంగాల్లో మగ్గుతున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం 14 ఏండ్ల లోపు పిల్లలను చట్టవ్యతిరేకంగా పనిలో పెట్టుకోవడం లేదా ప్రమాదకర పరిస్థితుల్లో బతుకులను గడపడం చట్టవ్యతిరేకమని తెలుపుతున్నది. బాల కార్మిక దురాచారాన్ని రూపుమాపడానికి 1986 బాల కార్మిక చట్టం, 2017 బాల కార్మిక చట్ట సవరణ, 1987లో బాల కార్మికుల జాతీయ పాలసీ లాంటివని తేవడం, అమలు పరచడం జరుగుతున్నది.

ఐరాస-అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్‌ఓ)-యూనిసెఫ్‌ల చొరవతో ప్రతి ఏట 12 జూన్‌న "ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం ( వరల్డ్ డే అగెనిస్ట్ చైల్డ్ లేబర్)"ను పాటించడం ఆనవాయితీగా మారింది. ఈ వేదికగా బాల కార్మిక దురాచారాన్ని కట్టడి చేయడం, అవగాహన కల్పించడం, కఠినంగా చట్టాలు అమలు చేయడం, బాలలకు/కుటుంబాలకు సరైన సహాయాలు అందించడం లాంటివి జరుగుతున్నాయి. 2025 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం ఇతివృత్తంగా "ప్రగతి స్పష్టమే కాని ఇంకా చేయాల్సింది ఉంది : బాలకార్మిక దురాచార నిర్మూలన వేగం పెంచుదాం" అనబడే అంశాన్ని తీసుకున్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## బి.ఆర్.కె భవన్ కు తరలిన శేరిలింగంపల్లి బి.ఆర్ఎస్ నాయకులు.



తొలిఅడుగు, శేరిలింగంపల్లి : కాళేశ్వరం కమిషన్ ముందు తన అభిప్రాయం వివరించడానికి వస్తున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కు సంఘీభావంగా ట్యాంక్ బండ్ వద్ద గల బి ఆర్ కే భవన్ కు శేరిలింగంపల్లి బీఆర్ఎస్ నాయకులు చేరుకున్నారు. కాళేశ్వరం కమిషన్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు గుర్ల తిరుమలేష్, మిద్దెల మల్లారెడ్డి అద్వర్యంలో కెసిఆర్ కు మద్దతుగా వేలాది మంది శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ 14 సంవత్సరాలు ఉద్యమం చేసి సాధించిన తెలంగాణ, తొమ్మిదిన్నర సంవత్సరాలు అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ ను నెంబర్ వన్ గా నిలబెట్టిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు. అలాంటి వారిని ఏదో లక్ష కోట్లు అవినీతి జరిగిందని లేనిపోని సొల్లు మాటలు చెప్పి, బట్ట కాల్చి మీద వేసి దోషి గా నిలబెట్టి విచారణకు పిలవడం చాలా దారుణమన్నారు. ఇలాంటి ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ కు ప్రజలు మద్దతు ఉన్న గొప్ప నాయకుడని ఎవ్వరూ ఏమి చెయ్యలేరని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ పరిపాలించడం చేతకాక కేసీఆర్ కు, బీఆర్ఎస్ కు ప్రజల్లో వస్తున్న స్పందనను చూసి ఇలాంటి కుట్రలు చేస్తున్నారన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ బలపడి మళ్లీ అధికారం లో కీ వస్తుందని భయపడి ఇలాంటి కుటిల రాజకీయ నీతిని అనుసరిస్తున్నారన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని కేసీఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్. బాబాయ్, శంకర్ నాయక్, సతీష్, రాజు ముదిరాజ్, అవినాష్ రెడ్డి, శ్రీనివాస్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.


## భారీ ఎత్తున హాష్ స్వాధీనం

తొలిఅడుగు, : ఏపీ నుంచి బెంగుళూర్‌కు హైదరాబాద్ మీదుగా భారీ ఎత్తున్న హాష్ అయిల్‌ను స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు పట్టుకున్నారు. రాష్ట్రంలోనే మొదటి సారిగా రూ. 1.2 కోట్ల విలువైన 20 కిలోల హాష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు వెల్లడించారు. బుధవారం ఎల్బీనర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీ వివరాలను వెల్లడించారు. ఏపీలోని అల్లూరిసీతారామరాజు జిల్లా, కిన్నెరలోయ గ్రామానికి చెందిన పంగి కేశవరావు అలియాస్ కేశవ్ గతంలో డ్రగ్స్ దందా చేస్తుండగా అనాకపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. ఇతని చిన్ననాటి స్నేహితుడు ఆర్టీఏ ఏజెంట్ అయిన కృష్ణకు అక్రమంగా డ్రగ్స్‌ను రవాణా చేయడంపై పట్టుంది. ఏపీ, ఒడిశాల నుంచి హైదరాబాద్, బెంగుళూర్ ఇతర ప్రాంతాలకు ఈజీగా డ్రగ్స్‌ను రవాణా చేసే మార్గాలను ఎప్పకటిప్పుడు తనకున్న పరిచయాలతో తెలుసుకుంటాడు. గంజాయి కిలోల కిలోలు తీసికెలితే ఎక్కడో ఓ దగ్గర పట్టుబడుతున్నారని, భారీ ఎత్తున గంజాయి తీసికెళ్లడం కూడా కష్టంగా మారిందని, పోలీసుల నిఘా పెరిగిందని గుర్తించారు. దీంతో 40 కిలోల గంజాయితో ఒక కిలో చొప్పున హాష్ అయిల్ తయారు చేస్తుంటారు, ఇలా తయారు చేసిన హాష్ అయిల్‌ను చిన్న మొత్తాలలో ఇతర ప్రాంతాలకు అక్రమ రవాణా చేసేందుకు ఫ్లాన్ చేశారు. ఇందులో బాగంగా ఒడిశాకు చెందిన సివిల్ కాంట్రాక్టర్ అయిన జయరాం ఖీముందును తమతో కలుపుకున్నారు. బెంగుళూర్‌కు 20 కిలోల హాష్ అయిల్‌ను సరఫరా చేసేందుకు ఫ్లాన్ చేశారు. ఇందులో భాగంగా కృష్ణ 20 కిలోల హాష్ అయిల్‌ను కేశవ్, జయరాంకు అప్పగించాడు. దీంతో ఇద్దరు కలిసి బుధవారం ఉదయం హైదరాబాద్ శివారు చేరుకున్నారు, ఓఆర్ఆర్ సమీపంలోని పెద్దఅంబర్‌పేట్, సంపూర్ణ హెూటల్ సమీపంలో బెంగుళూర్ నుంచి దానిని తీసికెళ్లేందుకు వస్తున్న వారి గూర్చి ఎదురు చూస్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో ఎల్బీనగర్ ఎస్ఓటీ ఇన్స్‌పెక్టర్ వెంకటయ్య, అబ్దుల్లాపూర్‌మెట్ ఇన్స్‌పెక్టర్ అశోక్‌రెడ్డి బృందాలు ఆ కేశవ్, జయరామ్‌లను అదుపులోకి తీసుకొని తనిఖీ చేయడంతో 20 కిలోల హాష్ అయిల్ లభ్యమయ్యింది. దీంతో ఇద్దరిని అరెస్ట్ చేసి, పరారీలో ఉన్న ఆర్టీఏ ఏజెంట్ కృష్ణ, బెంగుళూర్ నుంచి వచ్చే పార్టీల కోసం గాలింపు చేపట్టారు. కాగా, గంజాయి, హాష్ అయిల్ హైదరాబాద్‌లోకి రాకుండా ఉండేలా కట్టుదిట్టమైన నిఘా కొనసాగుతుందన్నారు. ఎక్కడైనా పార్టీలు, స్థానిక యువత గంజాయి ఇతర డ్రగ్స్ వాడుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీపీ సూచించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ ఇంఛార్జీ డీసీపీ మనోహర్, ఎస్ఓటీ అదనపు డీసీపీ షఖీర్ హుస్సేన్, ఇన్‌స్పెక్టర్లు వెంకటయ్య, అశోక్‌రెడ్డిల బృందాన్ని సీపీ అభినందించి వారికి రివార్డులు అందజేశారు.

## రంగారెడ్డి జిల్లా జర్నలిస్టుల పిల్లలకు ప్రయివేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ.

- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా విద్యాధికారి సుశీందర్ రావు.
- జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విధ్యను అందించాలని టీయూడబ్ల్యూజే -ఐజేయూ జిల్లా యూనిట్ అభ్యర్థన.
- హర్షం వ్యక్తం చేస్తున్న జర్నలిస్టులు.
- కలెక్టర్,డీఈఓ లకు ధన్యవాదాలు:ఎండి సలీమ్ పాషా,సత్యనారాయణ.

రంగారెడ్డి, తొలిఅడుగు : రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు పూర్తి రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే జిల్లా శాఖ తరుపున చేసిన వినతికి స్పందించిన డిఈఓ 50 శాతం రాయితీ ఇవ్వాలని బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలోని ఏలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రయివేటు పాఠశాలలో పిల్లల చదువులకు ఫీజులు భారంగా మారాయని జిల్లా కలెక్టర్ తో పాటు డిఈఓ దృష్టికి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా నేతృత్వంలోని బృందం తీసుకెళ్లటంతో ఈ మేరకు ఆయన ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణరెడ్డి గారికి,డి ఈ ఓ సుశీందర్ రావు గార్లకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా, కార్యదర్శి సత్యనారాయణలు,ఏలోక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు శ్రీశైలం, శ్రీనివాస్ లు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పాఠశాలల్లో వర్తించేలా చూడాలని కోరారు.



**PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER**
**RANGA REDDY DISTRICT**
**Present: P. Suseendra Rao, M.Sc., B.Ed.,**

**Proc. Rc. No. 1311/DEO-RR/2025** **Date: 10-06-2025**

**Sub:** School Education – Rangareddy District – Providing fee concession to the children of Working Journalists studying in Private Unaided Schools – Orders for the academic year 2025–26 – Issued – Reg.

**Ref:** Representation dated 04-06-2025 received from the Telangana State Union of Working Journalists, Rangareddy District.

***

The Telangana State Union of Working Journalists, Rangareddy District, in the reference cited, have submitted a representation requesting continuation of the fee concession for the children of working journalists studying in private unaided schools for the academic year 2025–26.

In view of the above, it is informed that as per existing government guidelines, working journalists are eligible for a concession of up to 50% in school tuition fees for their children. The same is to be extended for the academic year 2025–26 as well.

Accordingly, all the Private Unaided Schools functioning in Rangareddy District are hereby instructed to grant fee concession up to 50% to the children of working journalists who are serving in any part of Rangareddy District, subject to verification of valid accreditation cards issued by the Government of Telangana.

The Mandal Educational Officers are instructed to communicate these orders to all private unaided schools under their jurisdiction and ensure strict implementation of the same.

**District Educational Officer**
**Rangareddy District**

**To:**
All the Private Unaided Schools functioning in Rangareddy District through the Mandal Educational Officers concerned.

**Copy to:**
- All Mandal Educational Officers in the District.
- Telangana State Union of Working Journalists, Rangareddy District.



# సాగు భూముల్లో సర్కారు పాగా?

- రావిర్యాలలో స్వాధీనానికి యత్నం
- పోలీసులతో అధికారుల బలప్రయోగానికి యత్నం
- రైతులకు అండగా నిలిచిన మాజీ మంత్రి సబిత
- న్యాయం జరుగకపోతే బైఠాయిస్తానని హెచ్చరిక
- బుల్డోజర్లకు అడ్డుగా కూర్చొని రైతుల నిరసన



తొలిఅడుగు, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల గ్రామంలో రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లో అధికారులు బుల్డోజర్లను దించి ఫెన్సింగ్ వేయడానికి ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్న రైతులు ఎన్నో ఏండ్లుగా తాము చేసుకుంటున్న భూములను ఎలా తీసుకుంటారని ప్రశ్నిస్తూ బుల్డోజర్లకు అడ్డుగా కూర్చున్నారు. దీంతో అధికారులు పోలీసు అదనపు బలగాలు రంగంలోకి దించి రైతులను బలవంతంగా పక్కకు నెట్టేసి భూముల స్వాధీనానికి ప్రయత్నించారు. గ్రామంలోని సర్వే నంబర్ 289 లోని సుమారు వంద ఎకరాల భూమి రంగారెడ్డిజిల్లా కలెక్టరేట్‌కు అతి సమీపంలో ఉంది. ఈ భూమిని గతంలో ప్రభుత్వం హౌసింగ్‌బోర్డుకు ఇచ్చినట్టు చెప్తున్నారు. రెవెన్యూ, పోలీసు, హౌ సింగ్‌బోర్డు, టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో బుధవా రం ఆ భూమిని స్వాధీనం చేసుకొనేందుకు యత్నించారు. ఉదయమే పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి, బుల్డోజర్లను దించారు. ఈ విషయం తెలుసుకున్న రావిర్యాల గ్రామాల రైతులు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకొని జేసీబీలకు అడ్డుగా కూర్చున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అక్కడికి చేరుకున్నారు. ఆమె వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి.. ఎన్నో ఏండ్లుగా రైతులు సాగుచేసుకుంటున్న భూమిని ఎలాంటి నోటీసులివ్వకుండా ఎలా స్వాధీనం చేసుకుంటారని ప్రశ్నించారు. రైతులకు న్యా యం జరిగేలా చూడాలని, లేదంటే రావిర్యాల భూమిలో బైఠాయిస్తానని హెచ్చరించారు.

### సర్వేనంబర్ల మధ్య తికమక

రావిర్యాల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనంబర్ 289లో సుమారు 400ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములున్నాయి. వాటిలో వంద ఎకరాలను ప్రభుత్వం హౌసింగ్‌బోర్డుకు అప్పగించినట్టు సమాచారం. సర్వేనంబర్ 73లో గల 53 ఎకరాల భూమిని రావిర్యాలకు చెందిన సుమారు 60 మంది రైతులు ఎన్నో ఏండ్లుగా సాగుచేసుకుంటున్నారు. ఆ సర్వేనంబర్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే రోడ్డు పక్కనే ఉందని, అప్పటి అధికారులు చూపించి అక్కడే రైతులకు పట్టాలిచ్చారు. ఆ భూమిని రైతులు సాగు చేసుకుంటున్నారు. ఇటీవల గ్రీన్‌ఫీల్డ్‌రోడ్డు భూసేకరణ కోసం ప్రభుత్వం ఈ రైతులకే నోటీసులు కూడా ఇచ్చింది. అయితే 73 సర్వేనంబర్‌లోగల భూమిని రైతులు సాగుచేసుకుంటున్నారని, కానీ ఆ భూమి 289 సర్వేనంబర్ పరిధిలోకి వస్తుందని అధికారులు చెప్తున్నారు. మరి 73 సర్వే నంబర్ ఎక్కడ వస్తుందో చూపించాలని రైతులు పట్టుబట్టారు. 73 సర్వేనంబర్ లేనే లేదని రెవెన్యూ అధికారులు అంటున్నారు. కానీ, 73 సర్వేనంబర్‌లో కాస్తుకాలంలో రైతుల పేర్లు వస్తుండటంతో పాటు పన్నులు కూడా చెల్లించారు. ఇప్పుడు ఈ భూములు 289 సర్వేనంబర్ పరిధిలోకి వస్తాయని అధికారులు వాదిస్తున్నారు. దీంతో ఈ వివాదం రోజంతా సాగింది.

### న్యాయం జరుగకపోతే ఇక్కడే బైఠాయిస్తా : మాజీ మంత్రి సబిత

రావిర్యాల గ్రామంలో ప్రభుత్వ భూమి ఎన్నో ఏండ్లుగా రైతులు సాగుచేసుకుంటున్నారని, ఆ భూములను రైతుల నుంచి బలవంతంగా లాక్కుంటే సహించేది లేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హెచ్చరించారు. రైతులకు న్యాయం జరగకపోతే ఈ భూముల వద్దే బైఠాయిస్తామని అన్నారు. ఈ భూములను రైతులే సాగుచేసుకుంటున్నట్టు పహాణీ రికార్డులో కూడా ఉందని, అలాగే, పన్నులు కూడా చెల్లించినట్టు రసీదులున్నాయని తెలిపారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ప్రభుత్వం స్వాధీనం చేసుకోవటానికి ప్రయత్నించటం సమంజసం కాదని అన్నారు. వెంటనే ఆ భూములను రైతులకు అప్పగించాలని ఆమె డిమాండ్ చేశారు.

## జనగామ శాసనసభ్యులు అభిమాన నాయకులు పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని జనగామ లో అబ్దుల్లా బాబా దర్గాలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన మైనార్టీ నాయకులు

తొలిఅడుగు, జనగామ, జూన్ 11 : బుదవారం నాడు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడి హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని బిఆర్ఎస్ మైనార్టీ నాయకులు కలిసి జనగామలో అబ్దుల్లా బాబా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. ఇందులో జనగామ బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ యాకూబ్ పాషా. జనగామ పట్టణ బిఆర్ఎస్ నాయకులు మహమ్మద్ సాజిద్ భాయ్, జనగామ మండల బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షులు యాకుబ్ పాషా. బిఆర్ఎస్ యువ నాయకులు రిజ్వాన్, అమీర్, అమన్, తదితరులు పాల్గొన్నారు.



## గజ్వేల్ లో బాలాజీ న్యూరో హాస్పిటల్ ప్రారంభం




తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 11 : గజ్వేల్ పిడిచెడ్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ న్యూరో హాస్పిటల్ బుదవారం ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి బాలాజీ న్యూరో హాస్పిటల్ ప్రారంభం కార్యక్రమంలో పాల్గొని యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ న్యూరో హాస్పిటల్ డాక్టర్లు మాట్లాడుతూ, గజ్వేల్ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో బాలాజీ హాస్పిటల్ ప్రారంభించడం జరిగిందని, అనుభవజ్ఞులైన డాక్టర్లతో నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ వర్ధన్ రెడ్డి, డాక్టర్ సాయి, లింగ కనక ప్రసాద్, యావగారి సంతోష్ రెడ్డి, కర్రే సాయిలు, గుర్రాల కృష్ణమూర్తి, లాబ్ రాజు, పాతూర్ నర్సింలు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 14 వ రోజు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణా కార్యక్రమం లో భాగంగా ఇల్లంతకుంట, మల్యాల, లక్ష్మాజిపల్లి గ్రామాలలో శిక్షణా కార్యక్రమం







తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 11 : కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమంను మే 29 నుండి జూన్ 12 వరకు అనగా 15 రోజులు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈ రోజు అనగా 11.06.2025 బుధవారం రోజున కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట %డ% వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట, లక్ష్మాజిపల్లి, మల్యాల గ్రామాలలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ సహాయ సంచాలకులు సునీత గారు విచ్చేసి రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవికే నుండి జె.విజయ్, సేద్య విభాగ శాస్త్రవేత్త %డ% వ్యవసాయ అధికారి సూర్యనారాయణ గారు, వ్యవసాయ విస్తరణ అధికారులు అధికారులు సంపత్ , ప్రవళిక పాల్గొనడం జరిగింది.




## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్

**- మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన హుజూరాబాద్ యువజన కాంగ్రెస్ నాయకులు**

తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 11 : ఈ నెల 9 సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులను రాష్ట్ర ప్రధాన కార్యదర్శులను నియమిస్తూ నియమక పత్రాలని విడుదల చేసింది అందులో భాగంగా గౌరవనీయులు ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ని తెలంగాణా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించడం జరిగింది నిన్న హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్లో హుజురాబాద్ నియోజకవర్గనికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు "ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో యువజనకాంగ్రెస్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు చిన్నాల శ్రీకాంత్ నియోజకవర్గం కార్యదర్శి ఉమ్మడి సందీప్ జమ్మికుంట పట్టణ ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు బిసది వంశి తదితరులు పాల్గొన్నారు.



## జోగులాంబ గద్వాల జిల్లాలో తలంబ్రాల పంపిణి



**- రామకోటి రామరాజు సహకారంతో పంపిణి చేసిన**

**- వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి**

తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 11 : సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా లోని కృష్ణానది తీరాన బీచుపల్లి ఆంజనేయస్వామి సన్నిధిలో శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు సహకారంతో భద్రాచల సీతారాముల కల్యాన ముత్యాల తలంబ్రాలు బుధవారం నాడు వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి ఆధ్వర్యంలో వందలాది భక్తులకు తలంబ్రాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్బంగా భక్తులు మాట్లాడుతూ మా గ్రామానికి మొదటి సారిగా భద్రాచల దేవస్థానం నుండి తలంబ్రాలు రావడం మా అదృష్టం అని భక్తులు కోనియాడారు. ఆలయ అర్చకులు మారుతి పాల్గొన్నారు.

# బడిబాటలో భాగంగా జెడ్ పి హెచ్ ఎస్ ఓబులకేశ్వపూర్ ను సందర్శించిన జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ దర్శనం భొజన్న

తొలిఅడుగు, జనగామ,జూన్ 11 : ఈ రోజు జెడ్ పి హెచ్ ఎస్ ఓబులకేశ్వపూర్ పాఠశాలను జిల్లా విద్యాశాకాధికారి శ్రీ దర్శనం భొజన్న సందర్శించి, బడిబాట కార్యక్రమం ఎలా సాగుతుందో చూశారు. దివి 12-06-2025 నుండి 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభమవుతుంది, కాబట్టి విద్యార్థులకు స్వాగతం పలుకాలని, ప్రభుత్వ పాఠశాలల్లో నమోదుకు బాగా పెంచాలని, రేపు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పొస్తకాలు, ఏకరూప దుస్తులను ఇవ్వాలని ఆదేశించారు. పాఠశాలలో ప్రతి తరగతిని పరిశీలించారు. పాట్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. కిచెన్ షెడ్, టాయిలెట్స్ శు బ్రాంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీ శ్రీధర్, విష్ణుమూర్తి, శాంతి కుమారి మొదలైన వారు పాల్గొన్నారు.



# బాధలోనూ.. అవయవదానం చేయడం స్ఫూర్తిదాయకం



తొలి అడుగు, చిన్న కోడూరు, జూన్ 11 : ఉత్తమ పట్టు రైతు అయినటువంటి పెద్దోళ్ల ఐలయ్య కుమారుడు వెంకటేష్ అకాల మరణం చెందడం బాధాకరమని.. దుఃఖంలోనూ అవయవాలు దానం చేయడం వారి గొప్ప మనసును చాటుతుందని.. పట్టు పరిశ్రమ శాఖ సీనియర్ శాస్త్రవేత్తలు ప్రవీణ్ కుమార్, వినోద్ కుమార్ యాదవ్, రాఘవేంద్ర, ఏడి ఇంద్రసేనారెడ్డిలు అన్నారు. బుధవారం చిన్నకోడూరు మండలం చందులాపూర్ లో జిల్లా పట్టు రైతుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు ఐలయ్యను వారు పరామర్శించి సంతాప సభ నిర్వహించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టు సాగులో ఎంతో ఆదర్శంగా నిలిచిన రైతులు ఐలయ్య,, నరసింహులు కుటుంబంలో ఇలాంటి సంఘటన జరగడం విషాదకరమన్నారు. చిన్నతనంలోనే వారి కుమారుడు మృతి చెందినప్పటికీ మరొకరికి జీవం పోసేలా అవయదానం చేసి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ తల్లిదండ్రులను అభినందించారు. కార్యక్రమంలో పట్టు పరిశ్రమ జిల్లా అధికారి రేణుశర్మ, అధికారి సూరయ్య, జిల్లా పట్టు రైతులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కి మద్దత్తు గా బీ ఆర్ కే భవన్ కి గజ్వేల్ బీ ఆర్ ఎస్ నాయకులు

**– తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆలూ పెరగని పోరాటం చేసిన కెసిఆర్**



తొలిఅడుగు, గజ్వేల్, జూన్ 11 : దేశంలోని ప్రతి పార్టీని ఒప్పించి తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ముందుకు సాగినటువంటి మహానేత మాజీ సీఎం కేసీఆర్ గారు అని కళ్యాణ్ కార్ నర్సింగరావు కౌన్సిలర్ కనకయ్య మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్ కళ్యాణ్ కార్ శ్రీనివాస్ అన్నారు రాజకీయ కక్ష సాధింపులో భాగంగా ఏనాడు తెలంగాణ ఊసెత్తని రేవంత్ రెడ్డి గారు కేసీఆర్ గారిని ఏదో అభాస పాలు చేయాలని వాళ్ళ కుటుంబాన్ని వేధించాలని ఆలోచనతోటి కాళేశ్వరం పైన కమీషన్ వేసి ఆయనకు ఉన్నటువంటి చరిష్మాను తుడిపేయాలని చూస్తే అది జరగని పని అని గుర్తుంచుకోవాలి బుక్కెడు నీళ్ల కోసం సాగు తాగు నీరు లేక ఇబ్బందులు పడ్డటువంటి తెలంగాణను పదేళ్ల కాలంలోనే సస్యశ్యామలం చేసే దిశగా ఏర్పాటు చేసిందే కాలేశ్వరం ప్రాజెక్టు స్వాతంత్రం ఏర్పాటు చేసినాక ఏర్పడ్డటువంటి ఆంధ్ర వలస పాలనలో కనీసం మంచినీళ్లు ఇయ్యాలనే సోయి లేకుండా పాలన జరిపినటువంటి నాయకుల సంకలు నాకినటువంటి ఈ రేవంత్ రెడ్డి ఈరోజు నేను ఏదో పడగొడతానని చెప్పి నన్ను ఓటుకు నోటు కేసులో జైల్లో పెట్టారు కాబట్టి వాళ్లను కూడా నేను జైల్లో పెట్టాలంటే అది జరగని ముచ్చట రేవంత్ రెడ్డి గారు నీవు కేసీఆర్ గారిని జైలుకు పంపించే ఆలోచన కంటే ముందుగా ప్రజా పాలన నీకు ప్రజలు ఇచ్చినటువంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచిగుండు కానీ నీ యొక్క విధానంతో మళ్ళీ 40, సంవత్సరాల దాకా కాంగ్రెస్ పార్టీ పేరు ఎత్తకుండా చేస్తున్నటువంటి వ్యక్తివి నువ్వు కాంగ్రెస్ పార్టీ కాకుండా ఇంకెవరికో కొమ్ము కాస్తున్నట్టు పాలన చేతగాక ఉన్నటువంటి వ్యక్తివి నీవు కేసీఆర్ గారిని టచ్ చేయలేవని గుర్తుంచుకోవాలి ప్రతి ఇంటికి నల్ల నీళ్లు ఇచ్చి ప్రతి గుంటకు సాగునీరు ఇచ్చినటువంటి మహా నేత కేసిఆర్ గారు నీవు ఎన్ని విధాలుగా ప్రయత్నం చేసిన కేసీగా గారికి ఉన్నటువంటి చరిస్మను తగ్గించలేం అని ఒకసారి గుర్తుంచుకోవాలి కెసిఆర్ కు మద్దతుగా బిఆర్కె భవన్ కు బయలుదేరిన వారిలో ఏలే వెంకటేష్ నాగరాజు గౌడ్ మామిడి నరేష్ గౌడ్ శ్రీరామ్ మల్లేష్ కాట్ కళ్యాణ్ నజీర్ లు పాల్గొన్నారు.

# బీఆర్‌కే భవన్ కు చేరుకున్న కేసీఆర్

**– బీఆర్‌కే భవన్ వద్ద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**– కేటీఆర్ తో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరియు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు పార్టీ నాయకులు**





తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 11 : కాళేశ్వరం కమిషన్ విచారణ లో భాగాంగ బీఆర్‌కే భవన్ కు మాజీ ముఖ్య మంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన కేసీఆర్ కి సంఘీభావంగా బీఆర్‌కే భవన్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన కేసీఆర్ కి సంఘీభావంగా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,మాజీ మంత్రులు,మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎంపిలు బీఆర్ఎస్ శ్రేణులతో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్‌కే భవన్ చేరుకున్నారు.కేటీఆర్ తో పాటు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి కూడా పాల్గొన్నారు..

# భాజపా తోనే అభివృద్ధి సాధ్యం...


**– బీజేపీ మండల అధ్యక్షుడు బోలిపల్లి తిరుపతిరెడ్డి...**



తొలిఅడుగు, గజ్వేల్ జూన్ 11 : బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా నరేంద్ర మోదీ చిత్రపటానికి వర్గల్ మండలం నాచారం గ్రామంలో బూత్ అధ్యక్షులు సంగం శ్రీనివాస్, కలకుంట్ల రమేష్ అధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డీ,ఉపాధ్యక్షులు బండ్ల రవీందర్ ,జంగం యాదగిరి బీజేవైఎం జిల్లా కార్యదర్శి బబ్బూరి రవీందర్ సీనియర్ నాయకులు శీలం నర్సింలు ఇసురి యాదగిరి కట్టే రమేష్ పర్స యాదగిరి శీలం నాగరాజు బండ్ల వినయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మండల అధ్యక్షులు బొల్లిపల్లి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఈ 11 సంవత్సరాల కాలం లో ఎన్నో కొత్త పథకాలు,"సబ్ కా సాత్ సబ్ కా వికాస్ " సబ్ కా ప్రయత్న, సబ్ కా విశ్వాస్ " అనే మంత్రంతో కేంద్ర ప్రభుత్వ పథకాలు అభివృద్ధి పనులు ఆశయాలు ప్రతి గ్రామంలో బూత్ అధ్యక్షులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రతి పౌరుడిని అభివృద్ధి బాటలోకి తీసుకు రావాలి అన్నారు. మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు స్ఫూర్తి తో ఆయన బాటలో జిల్లా అధ్యక్షులు బైరిశంకర్ ఆధ్వర్యంలో ఇంకా మరేన్నో కార్యక్రమాలు చేస్తాం అని తెలియజేశారు

# మండల అధ్యక్షుని పదవిలో బీసీలకు అవకాశం ఇవ్వాలి

**– సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చెరుకు శివయ్య గౌడ్**



తొలి అడుగు, వలిగొండ, జూన్ 11 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పదవి బీసీ నాయకులకు ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చెరుకు శివయ్య గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఎంపికై దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్ష పదవి బీసీ నాయకులకు ఇవ్వాలని అన్నారు. మండల అధ్యక్షుడు పదవి కోసం తన దరఖాస్తులు జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డికి అందజేస్తామన్నారు.

# భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు



తొలిఅడుగు, మణుగూరు, జూన్ 11 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం గాంధీ బొమ్మ సెంటర్ మణుగూరు ప్రభుత్వ బాలికల హై స్కూల్ నందు భూభారతి గ్రామ రెవిన్యూ సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాయం హాజరు అయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలుపరుస్తుందని గత ప్రభుత్వం ధరణి పోర్టల్ పేరుతో ఎన్నో అవకతవకలు జరిగాయని, రైతులు చాలా నష్టపోయారని ఎందరో రైతులు ఇబ్బందులు పాలయ్యారని, భూభారతి చట్టం రైతులందరికీ చాలా మేలు కలిగిస్తుందని సులువుగా అర్థమవుతుందని భూమి యొక్క వివరాలను దరఖాస్తు రూపంలో గ్రామ రెవిన్యూ శాఖ అధికారులకు అందజేసి మీ యొక్క భూమి వివరాలను నమోదు చేసుకోగలరని, భూభారతి చట్టం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ సదస్సుకు హాజరు కాలేని రైతులు నేరుగా తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్వో నరేష్, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు తరుణ్ రెడ్డి, శివాలయం గుడి ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, మండల నాయకులు, గ్రామస్తులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయసులో రికార్డ్ సృష్టించిన గిరిష్మా



తొలిఅడుగు, జూన్ 10 : చేస్ నాణేలను గుర్తించి వాటి పేర్లను 5 సేకల్లోపఠించి 8 సెకల్లో గుర్తించి రికార్డు బద్దలు కొట్టిన పిన్ని.గ్రీష్మిక అభినందించినలు తెలియజేసిన తల్లిదండ్రులు ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం పిన్ని శ్రవణ్ కుమార్ పూజిత దంపతుల కుమార్తె గ్రీష్మిక చెస్ నాణేలను గుర్తించి వాటి పేర్లను పఠించడంలో అత్యంత వేగవంతమైనది (పసిపిల్లలు)" అనే ప్రపంచ రికార్డు హైదరాబాద్ (తెలంగాణ) భారతదేశం నుండి పిన్ని గ్రీష్మిక 9 మే 2025న సాధించారు. 2 సంవత్సరాల 7 నెలల 3 రోజుల వయస్సు గల పిన్ని గ్రీష్మిక అన్ని చెస్ నాణేలను గుర్తించి వాటి పేర్లను 5 సెకన్లలో పఠించి, 8 సెకన్లలో గుర్తించి పఠించిన మునుపటి రికార్డును బద్దలు కొట్టింది. మరియు పిన్ని వెంకటేశ్వర్లు దంపతులు మరియు రోకటి సురేష్ దంపతులు ఏనుకూరు మండల ప్రజలు జూలూరుపాడు మండల ప్రజల అభినందనలు తెలియపరుస్తున్నారు భవిష్యత్తులో మరెన్నో పతాకాలు అందుకోవాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

## అంతర్జాతీయ ఉష్ గోల్డెన్ చాంపియన్ మహ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ కు ఘనసన్మానం








తొలిఅడుగు, నిజామాబాద్, జూన్ 11 : రష్యాలో 2025 నిర్వహించిన ఇన్ మాస్కో ఉష్ స్పోర్ట్స్ చాంపియన్ లో నవీపేట మండల వాసి మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ బంగారు పథకాన్ని సాధించడం ఆనందదాయకమని నవీపేట్ మండల తహసిల్దార్ వెంకటరమణ అన్నారు. నవీపేట్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గోల్డెన్ తెలంగాణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాహెర్ బిన్ జాఫర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉష్ పోటీలో బంగారు పతకం సాధించిన మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ కి మండల ఎమ్మార్వో వెంకటరమణ, మండలానికి చెందిన పలువురు పెద్దలు బుధవారం శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ నవీపేట మండలం ఫతేనగర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ రష్యాలో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ విభాగం కు చెందిన ఉషు చాంపియన్షిప్ లో 17 దేశాలకు చెందిన 58 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని సాధించడం దేశానికి గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా పర్వేజ్ అహ్మద్ ఎన్ఆర్ఐ సీనియర్ కాంగ్రెస్ లీడర్ మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామమైన ఫతేనగర్ నుండి అంతర్జాతీయ స్థాయికి వెళ్లి అక్కడ క్రీడల్లో గెలుపొందడం భారతదేశానికే గర్వకారణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు బంగారు పతకం సాధించిన ఇమ్రాన్ ఆలీ ఖాన్ కు సహాయ సహకారాలు అందించాలని కోరుతానన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఇమ్రాన్ అలీ ఖాన్ కు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలు ప్రోత్సహించి మునుముందు మరెన్నో పథకాలు సాధించేందుకు సహకరించాలన్నారు. అనంతరం బంగారు పతకం గ్రహీత ఇమ్రాన్ అలీ ఖాన్ మాట్లాడుతూ నా విజయానికి కారణం తన తండ్రి సర్వర్ అలీ ఖాన్ అని ఆనందభాష్పాలతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన కోచ్ మొహమ్మద్ ఉమర్ బేసిక్ కోచ్ ను అందించగా అనంతరం పటియాలలో పూర్తి కోచింగ్ తీసుకున్నానని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తనకు ఏదైనా ఉద్యోగ భరోసాతో పాటు ప్లేయర్ గా ,కోచ్ గా అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ తెలంగాణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాహెర్ బిన్ జాఫర్,ఎంఏ సుభాన్ , జన వికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి, టిఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ రఫీక్, ఫతేనగర్ గ్రామస్తులు స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్ల కురుమలకు తీవ్ర అన్యాయం

- తెలంగాణ రాష్ట్రంలో కురుమ గొల్లలకు తీవ్ర అన్యాయం
- జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు మేకల రాములు యాదవ్ అధ్యక్షులు పెరవేనా కుమార్






తొలి అడుగు, కమలాపూర్, జూన్ 11 : గత తెలంగాణ ప్రభుత్వ కేసీఆర్ ప్రభుత్వంలో బీసీ బిడ్డలమైన మేము గొల్ల కురుమ బిడ్డలకు మంత్రి పదవులు ఇవ్వడం జరిగింది బిసి కురుమ గొల్ల బిడ్డలమైన మేము అత్యధిక జనాభా కలిగిన వారిమీ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో గొల్ల కురుమలకు చోటు కల్పించకపోవడం మంత్రి పదవి ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయం . అలాగే గత ప్రభుత్వం గొల్ల కురుమలను గుర్తించి గొర్ల యూనిట్లను పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా పెండింగ్ లో ఉన్న గొర్ల యూనిట్ పంపిణీని ప్రారంభించి అర్హులైన వారికి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము లేనియెడల విమర్శలు నీరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కేసీఆర్ ని కలిసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 11 : కాళేశ్వరం కమిషన్ విచారణ లో భాగంగా బీఆర్కే భవన్ కు హాజరైన మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసిన తర్వాత ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి కేసీఆర్ ని కలిశారు.తెలంగాణ రాష్టాన్ని సాధించిపెట్టిన మీపట్ల రేవంత్ సర్కార్ కక్షపూరితంగా వ్యవహారిస్తున్న తీరును తెలంగాణ సమాజం మొత్తం గమనిస్తుందని,తెలంగాణ ప్రజలు సరైన సమయం కోసం వేచి చూస్తున్నారని ఆ సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పాడనికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ తో కలిసిన సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు..

## ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



తొలి అడుగు, కమలాపూర్, జూన్ 11 : కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విధించిన గడువులోపు ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే కూల్చి వేస్తాం కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) నిర్మాణ పనులను బుధవారం రోజున స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి పరిశీలించారు . ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి రైల్వే అధికారులు, ఆర్ఓబి నిర్మాణ సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే విషయంపై వాకబు చేశారు. దాదాపు 10 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనుల జాప్యం వల్ల ప్రజలంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. సుమారు 70కోట్ల నిధులు ఆర్ఓబి నిర్మాణ కోసం కేటాయించిన పనులు ఇన్నేళ్లుగా మందకోడిగా కొనసాగుతూ వచ్చాయన్నారు. ఇటీవల అమృత్ భారత్ రైల్వే స్టేషన్ల ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనుల అలసత్వంపై సంబంధిత రైల్వే అధికారుల పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసి ఆగ్రహం వ్యక్తం చేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. నెలరోజుల్లోపు ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తి చేయకపోతే జెసిబి తో తామే కూల్చి వేస్తామని కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరించడంతో ప్రస్తుతం ఆర్ఓబి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రైల్వే అధికారుల అశ్రద్ధ కాంట్రాక్టర్ అలసత్వం కారణంగా ఇన్నేళ్లుగా ఆర్ఓబి నిర్మాణ పనులు ముందుకు కొనసాగలేదని తెలిపారు. ఉప్పల్ ఆర్ఓబి నిర్మాణ ఇక్కడి ప్రజల కు ఎంతో ఉపయోగకరమని, ప్రయాణ కష్టాలు, ఇబ్బందులు తొలగిపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో రైల్వే గేటు వద్ద వేచి ఉండే సమయం తగ్గి , ప్రమాదాలు నివారించే పరిస్థితి ఉండడంతోపాటు ఈ ప్రాంతం మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే రైళ్లతోపాటు, స్థానికులకు , ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా, సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ విధించిన గడువులోపు రైల్వే ఆర్ఓబి నిర్మాణ పనులు పూర్తి చేయాలని, లేకపోతే ఆర్ఓబిని కూల్చివేసి, ప్రజలకు క్షమాపణ చెప్తామని రైల్వే అధికారులను ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి హెచ్చరించారు. ఆర్ఓబి నిర్మాణ పనుల పట్ల అశ్రద్ధ వహించకుండా త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధి కాంట్రాక్టర్, రైల్వే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## చింతకుంటపల్లి గ్రామం లో ప్రభుత్వ భూమి కబ్జా..

- డిప్యూటీ ఎమ్మార్వోకు వినతి పత్రం అందచేసిన గ్రామ యువకులు..



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 11 : కేశంపేట మండలం పరిధిలో చింతకుంటపల్లి గ్రామంలో 98 సర్వే నెంబర్ లో 3ఎకరాల ప్రభుత్వ భూమి (పలుగు) కొందరు వారి స్వార్థం స్వలాభం కోసం ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వారితో ఒప్పందం చేసుకొని దర్జాగా 10రోజుల క్రితం పెన్సింగ్ వేసి ఇవ్వడం జరిగింది.. చుట్టు పక్కల రైతులను అడగగా ఇదంతా గ్రామానికి చెందిన నాయకుడు చేసాడని తెలిపారు.. రైతు లు వారిని అడ్డుకోవడాని వెళ్తే వారిని నీ భూమి నా రికార్డు లో ఉంది మీరు ఈ విషయం లో జోక్యం చేసుకుంటే మీకు ఆ భూమి మీకు చెయ్యము అని భయపెట్టారని రైతులు తెలిపారు.. ఈ విషయం ఆలస్యంగా గ్రామస్తుల ద్రుష్టికి వచ్చింది.అక్కడికి గ్రామ యువకులు వెళ్లి చూడగా పెన్సింగ్ వేసి ఉండడం తో యువకులు కేశంపేట ఎమ్మార్వో ద్రుష్టి కి తీసుకెళ్లారు.. డిప్యూటీ ఎమ్మార్వో కు యువకులు ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది దయచేసి ఆ భూమిని కాపాడాలని మరియు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యువకులు డిప్యూటీ ఎమ్మార్వో గీత కు వినతి పత్రం అందచేశారు. అధికారుల ద్రుష్టికి తీసుకెళ్లిన వారు బిఆర్ఎస్ యువ నాయకులు పోచమోని రమేష్ యాదవ్, గ్రామ యువకులు పల్లెమోని నవీన్, వట్టెల నరేష్, పల్లెమోని వినోద్, మల్లేష్ యాదవ్, కుమ్మరి రాజు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..



## రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధికి పాటు పాడుతాను.



తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 11 : గత ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన శివాలయం శిథిలం కావడంతో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామం పెద్దలు రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ ని ఏర్పాటు చేసుకొని శిథిలమైన శివాలయాన్ని తొలగించి పునః ప్రారంభించడానికి ముందుకు వచ్చి దాతల సహాయంతో అభివృద్ధి చేయడంలో భాగంగా మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు) జమ్మికుంట లోని తమ నివాసంలో బుధవారం రూ : 10,116 చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మతాల కలయికనే నా భారతదేశం అంటూ అన్ని కుల,మతాలను గౌరవిస్తూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని తమ గ్రామంలో శివాలయం పునః నిర్మాణం కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ నిర్మాణం పూర్తయ్యే వరకు భాగస్వామ్యం అవుతానని దేవాలయ అభివృద్ధికి తోడ్పడతానని అన్నారు.మడిపల్లి స్వగ్రామంలో జన్మించిన అంబాల ప్రభాకర్ తమ గ్రామ అభివృద్ధి కి ఎంత చేసిన తక్కువనేనని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తోడ్పడుతూ మడిపల్లి గ్రామం రుణం తీర్చుకుంటున్నానని అన్నారు.అదే మడిపల్లి గ్రామంలోనీ ప్రజలు, నాయకులు, ఉద్యోగ ఉపాధ్యాయులే, కాకుండా జమ్మికుంట పట్టణంలోని అధికారులు , వ్యాపారులు, రాజకీయ నాయకులు దేవాలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులను అభినందించారు. అదే విధంగా జమ్మికుంట (కొత్తపల్లి)చెందిన మెకానిక్ రాంపల్లి మధు దేవాలయాల అభివృద్ధికి రూ: 10,116 విరాళం కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు పోసిన సత్యనారాయణ, కస్తూరి రాములు, గుర్రాల మల్లారెడ్డి, పసరగొండ సదానందం, అనిల్ తదితలు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## 14 వ రోజు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ శిక్షణా కార్యక్రమం






తొలిఅడుగు, ఇల్లంతకుంట, జూన్ 11 : కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమంను మే 29 నుండి జూన్ 12 వరకు అనగా 15 రోజులు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ వ్యవసాయ అనుబంధ రంగాలలో నూతన సాంకేతిక పరిజ్ఞానం, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈ రోజు అనగా 11.06.2025 బుధవారం రోజున కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట %డ% వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట, లక్ష్మాజిపల్లి, మల్యాల గ్రామాలలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ సహాయ సంచాలకులు సునీత విచ్చేసి రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవికే నుండి జె.విజయ్, సేద్య విభాగ శాస్త్రవేత్త %డ% వ్యవసాయ అధికారి సూర్యనారాయణ , వ్యవసాయ విస్తరణ అధికారులు అధికారులు సంపత్ , ప్రవళిక పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడీ బడిబాట - తల్లిదండ్రులకు ఆహ్వానం

తొలి అడుగు, కమలాపూర్, జూన్ 11 : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల భీంపల్లి గ్రామానికి సంబంధించిన అంగన్వాడి బడిబాట కార్యక్రమం టీచర్ సులోచన .గ్రామానికి సంబంధించిన మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలకు సంబంధించిన పిల్లలందరినీ బడికి పంపాలని కోరడం జరిగింది వారి యొక్క తల్లిదండ్రులను ఆహ్వానం పలికి పిల్లల సంబంధించిన ఆహారం మరియు వారికి చదువుకునే పాఠ్య పుస్తకాలు. పిల్లలకు చదువు నేర్పే విధానాన్ని పూర్తిగా అవగాహన కల్పిస్తూ రాసుకోవడానికి సంబంధించిన టేబుల్ లను. కూర్చోవడానికి కుర్చీలను పూర్తి వివరాలను తల్లిదండ్రులకు అర్థమయ్యే పద్ధతిలో చెప్పడం జరిగింది వారికి సంబంధించిన ఆహార రోజుకు పెట్టే ఆహార పోషకాల గురించి. పిల్లలను పూర్తి బాధ్యతగా వ్యవహరిస్తామని పిల్లల తల్లిదండ్రులకు వివరించారు పిల్లలందరినీ సకాలంలో బడికి పంపాలని వివరించారు.




## విచారణ పేరుతో వేధిస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరు

- కాళేశ్వరం కండ్ల ముందు కనిపిస్తున్న కండ్లు లేని కబోదుల్లాగా కాంగ్రెస్ వ్యవహరిస్తుంది
- కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు సంతోషంగా ఉంటే కాంగ్రెస్ కు కడుపునొప్పి ఎందుకు?
- బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్ యాదవ్ మండిపాటు
- హైదరాబాద్ బీఆర్కే భవన్ వద్ద కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ షాద్ నగర్ బీ ఆర్ఎస్ శ్రేణులు ఆందోళన
- అధినేత కేసీఆర్ కు మద్దతుగా నినాదాలు



తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 11 : విచారణ పేరుతో మాజీ సీఎం కేసీఆర్ ను వేధింపులకు గురిచేసిన, ఇబ్బందులు పెట్టిన తెలంగాణ ప్రజలు ఊరుకోరని, తగిన రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కాళేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా బీఆర్కే భవన్ కు వచ్చిన అధినేత కేసిఆర్ కు మద్దతుగా షాద్ నగర్ నియోజకవర్గ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. అక్కడే ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. కేసీఆర్ కు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వై. రవీందర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పాలన కొనసాగుతుందని, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, అనవసరంగా వేధింపులకు గురిచేస్తూ మాజీ ప్రజాప్రతినిధులను, అధికారులను తీవ్రంగా బెదిరిస్తుందని వాపోయారు. మన కండ్ల ముందు కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు ప్రాజెక్టు ఫలాలు కనిపిస్తున్న, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కళ్ళు లేని కబోదుల వ్యవహరిస్తుందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. లక్ష కోట్ల స్కామ్ జరిగిందని, అర్థం లేని ఆరోపణలు చేస్తూ తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణం అనంతరం ఎన్నడూ లేని విధంగా పంట సాగు జరిగిందని, రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వం సైతం అంగీకరించిందని చెప్పారు. లక్షల ఎకరాలకు నీళ్ళని అందిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేయడానికి మానుకోవాలని సూచించారు. అధినేత కేసిఆర్ కు మద్దతుగా తెలంగాణ ప్రజలందరూ నిలుస్తారని, రానున్నది కేసీఆర్ ప్రభుత్వమే అనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రహించాలని అన్నారు. కేసీఆర్ ను ఉద్దేశ్యపూర్వకంగా వేధిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మరో మారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు..

## ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలి..



తొలిఅడుగు,హుజురాబాద్, జూన్ 11 : తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమ కళాకారులకు న్యాయం చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, రచయిత, గాయకుడు నేర్నాల కిషోర్ లు అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక చాలామంది కళాకారులకు న్యాయం జరుగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో సీఎం రేవంత్ రెడ్డి కళాకారులను ఆదుకుని ఉద్యోగాలు కల్పించాలని వారు కోరారు. తెలంగాణ ఉద్యమం కరీంనగర్ కేంద్రంగానే బలపడిందని, అందుకే ఈ నెల 15న ఉదయం పది గంటల నుండి రాత్రి పది గంటల వరకు కరీంనగర్ కళా భారతిలో జరిగే ' పాటల పల్లకిలో 12 గంటలు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మేధావులు, కళాకారులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమ పోస్టర్ ను వారు హుజురాబాద్ లో కళాకారులు చక్రాల రఘు, సందమల్ల నరేష్, యాకన్న, జంగ అనిల్, పిట్టల రమేష్, విష్ణు, ఆరూరి రాజు, నగేష్, జంపన్న, బుర్రగడ్డ రవి, గుమ్మడి జలపతిలతో కలిసి ఆవిష్కరించారు.

## రైతన్నల ఇంట పండుగ వాతావరణం వెల్లి విరవాలి...

- రైతు ప్రజాసంఘాల సమాఖ్య తరపున రైతులందరికి ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు
- రైతు ప్రజాసంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు...




తొలిఅడుగు, హుజురాబాద్, జూన్ 11 : విస్తారమైన వర్షాలతో ప్రాజెక్టులు, చెరువులు నిండి రైతన్నల భూముల్లో సమృద్ధిగా పంటలు పండి వారు సంతోషంగా ఉండి అన్నదాతల ఇంట పండుగ వాతావరణం నెలకొనాలని సమాఖ్య తరపున ఏరువాక పౌర్ణమి సందర్భంగా బుధవారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్నదాతలకు రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు శుభాకాంక్షలు తెలిపారు. రైతు పది వేళ్ళు మట్టిలోకి పోతేనే మన ఐదు వేళ్ళు నోటిలోకి వెళుతున్నాయని , రైతు సంతోషంగా ఉంటేనే భారతమాత ఆశీస్సులతో దేశం సుభిక్షంగా ఉంటుందని పోలాడి రామారావు పేర్కొన్నారు. రైతుల పెట్టుబడి వ్యయం పెరిగిపోతున్న నేపథ్యంలో రైతులకు ఇప్పుడున్న గిట్టు బాటు ధరను అన్ని పంటలకు మరింత గా పెంచాలని, ఎరువులకు, క్రిమి సంహారక మందులకు యంత్ర పరికరాలకు విరివిగా సబ్సిడీలు సకాలంలో అందించాలని ,50 ఏళ్లు నిండిన రైతన్నలకు నెలకు 5 వేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, రైతు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు అందించే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించే వయోపరిమితిని 70 ఏళ్లకు పెంచాలని, రైతులకు 25 లక్షల వైద్య ఆరోగ్య భీమా ఏర్పాటు చేయాలని, పంటల పెట్టుబడి సహాయాన్ని ఎకరాకు 15 వేల రూపాయల చొప్పున 10 ఎకరాల వరకు కట్ ఆఫ్ గా నిర్ణయించి రైతులకు పంట సాగు సమయంలో సకాలంలోఅందించాలన్నారు.ప్రకృతి వైపరీత్యాల తో నష్ట పోయిన రైతులకు గ్రామాన్ని యూనిట్ గా పరిగణించి ఎకరాకు 25 వేల రూపాయల పరిహారాన్ని తక్షణమే అందించాలని, రైతుల కళ్ళాల్లోనే నేరుగా ప్రభుత్వమే మద్దతు ధరతో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు జరిపి 48 గంటల్లో రైతులకు వారి ఖాతాల్లో నగదు జమచేయాలని పోలాడి రామారావు డిమాండ్ చేశారు. తమ పంట పొలాలల్లో గతంలోని మూస సాగు విధానాలకు స్వస్తిపలికి వాతావరణ మార్పులకనుగుణంగా అధునాతన సేంద్రియ, ఆర్గానిక్ వ్యవసాయం విధానాలను రైతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని రామారావు కోరారు .రైతులకు తమ ప్రైవేట్ అప్పులను తీర్చుకోవడానికి బ్యాంకుల నుండి ఋణాలు తీసుకునే అవకాశం ఉందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

దేశానికి అన్నం పెడుతున్న రైతన్నలకు గుర్తింపు దక్కడం లేదని పారిశ్రామికీకరణ పెరిగి వ్యవసాయం అంటరాని వృత్తిగా మారడం, రైతులను చిన్న చూపు చూడడం దురదృష్టకరమని పోలాడి ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు రైతు కూలీలకు న్యాయం జరగాలంటే వారికి అన్ని శాఖల్లో రిజర్వేషన్లు కల్పించాలని, లేకుంటే సంపన్నుల ఆధిపత్యంలోనే వ్యవస్థలు ఉండి పోయి కర్షకులకు న్యాయం జరగదని జస్టిస్ ఎన్వీ రమణ ఇటీవల వ్యక్తం చేసిన అభిప్రాయాలతో దేశ వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయని ఇది శుభ పరిణామమని అన్నారు.జస్టిస్ ఎన్వీ రమణ వ్యక్తం చేసిన అభిప్రాయాలకనుగుణంగా రైతులకు అన్ని రంగాల్లో తగిన గుర్తింపు కోసం,ప్రత్యేక రిజర్వేషన్ల అమలుకు రాజకీయాల కతీతంగా రైతు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో లక్ష్య సాధన ,దీర్ఘ కాలిక దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్మిస్తామని పోలాడి రామారావు ప్రకటించారు. తాము చేపట్టబోయే ఉద్యమ పంథా దేశ వ్యాప్తంగా రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించించబోతుందని ఇది రైతన్నలు, రైతు కూలీల అభ్యున్నతికి నవ శకానికి నాంది పలుకుతుందని రామారావు విశ్వాసం వ్యక్తం చేస్తూ అన్నదాత సుఖీ భవ అంటూ అన్నదాలందరికి నేడు ఏరువాక పౌర్ణమిసందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు పోలాడి రామారావు ప్రకటించారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## - ఇందిరమ్మ ఇండ్లు అంటానే ఇందిరమ్మ ప్రభుత్వం

తొలి అడుగు, కమలాపూర్, జూన్ 11 : ప్రజా ప్రభుత్వంలో పేదవారి స్వంత ఇంటి కల సాకారం చేస్తూ ప్రజల సంక్షేమం వారి ఆనందమే ధ్యేయంగా ముందుకు బాటలు వేసింది ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం. అని వెల్లడించారు గత ప్రభుత్వం %దీ=వా% కేసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్ల పంపిణీ చేయకుండా ప్రజలను గుర్తించకుండా మోసం చేసిందని విమర్శించారు ప్రజల సంతోషమే ఈ ప్రభుత్వ లక్ష్యం కాంగ్రెస్ అంటానే పేద ప్రజలు అని కొనియాడారు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో కమలాపూర్ మండల మరియు భీంపల్లి నాయకులు కార్యకర్తల గ్రామ కార్యదర్శి ఝాన్సీ సమక్షంలో ముగ్గు వేయడం జరిగింది పేద ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సంతోషంగా ధన్యవాదాలు తెలియపరుస్తూ ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వాసాల శ్రీనివాస్. కొల్లూరి రమేష్.మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకినపల్లి బిక్షపతి .



ఎండి తాజ్ మహమ్మద్ ఎలుగం రవి. యూత్ ప్రెసిడెంట్ కుక్కల ఓదెలు తాళ్ల పెల్లి గణేష్ పాల్గొనడం జరిగింది.

# సోషల్ మీడియాలో విద్యాశాఖను

## విద్యాశాఖ అధికారిపై వ్రాసిన తప్పుడు కథనంపై

తొలి అడుగు, షాద్ నగర్, జూన్ 11 : ఫరూక్ నగర్ మండల విద్యాశాఖ అధికారి మనోహర్ పై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన విషయం పై ఉపాధ్యాయ సంఘాలు ప్రెస్ మీట్ పెట్టి ఖండించాయి తేదీ 9/ 6/ 2025 నాడు షాద్ నగర్ ఎమ్మెల్యే గారిచే ప్రారంభించబడిన బడిబాట కార్యక్రమం గురించి మీడియాకు ఒక రోజు ముందుగానే సమాచారం మీడియా గ్రూపులలో విద్యాశాఖ అధికారి పోస్ట్ చేశారని పని అది తెలుసుకోకుండా ఆయనను అవమానిస్తూ వ్యక్తిగత కక్షతో తప్పుడు కథనాన్ని ప్రచురించడానికి ఖండిస్తున్నట్లు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా ఫరూక్ నగర్ మండలంలో ఎంఈఓ ప్రత్యేక చొరవ తీసుకుని సొంత ఖర్చులతో ప్రచార రథాన్ని ఏర్పాటు చేసి అన్ని ఉపాధ్యాయ సంఘాలతో సమన్వయం చేసుకుంటూ ఉపాధ్యాయ బృందంతో నిరంతరం సంభాషిస్తూ బడిబాట కార్యక్రమం విజయవంతం చేయాలని సలహాలు సూచనలు ఇవ్వడమే కాకుండా గతంలో కూడా ఎన్నడు లేని విధంగా ఉదయం ఎనిమిది గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై భరోసాను కల్పిస్తూ ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రభుత్వ బడులను విద్యార్థులకు విద్యార్థులను నమోదు శాతాన్ని పెంచేందుకు అహర్నిశలు కృషి చేస్తూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు ఈ కార్యక్రమాన్ని ఏ విలేకరులు కూడా అభ్యంతరం కాని కామెంట్స్ కాని చేయలేదని కేవలం ఖాజాపాష మాత్రమే ఇలా కక్ష్య గట్టి సోషల్ మీడియాలో వ్యక్తిగతంగా ఏంఈఓ పేరును ఉచ్చరిస్తూ



- ఉపాధ్యాయ సంఘాల ఖండన, ప్రెస్ మీట్

వ్యక్తిగతంగా ఆయనను అవమానిస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చెయ్యడం సరైంది కాదని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిఆర్టియు శ్రీధర్ రెడ్డి టిపిఆర్టియు నేత జెసి వెంకటయ్య టీఎస్ యుటిఎఫ్ నాయకులు సత్యం వలిగే కృష్ణ తపస్ ఉపాధ్యాయ సంఘం నాయకులు సత్యం డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు తిరుమలయ్య మహిళా ఉపాధ్యాయులు లక్ష్మీదేవమ్మ జ్యోతిర్మయి అరుణ ప్రీతిబాల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు పడితే కాలనీ వాసులకి ఇబ్బందులే





తొలిఅడుగు, జమ్మికుంట, జూన్ 11 : జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో గల మారుతి నగర్ లో రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు వైపుగా పెరిగి, మట్టి రోడులో గుంతలుగా ఉండడంతో రాక పోకలకు తీవ్ర అంతరాయం కలిగి కాలని వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మాజీ మహిళ కౌన్సిలర్ పొనగంటి శ్రీలత వార్డ్ అధ్యక్షుడు పనికారి రమేష్ సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లాగా,వెంటనే స్పందించిన కమిషనర్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఏఈ నరేష్కి ఆదేశించగా అధికారులు దగ్గరుండి పిచ్చి మొక్కలు తొలగించి, గుంతలను పూడ్చి రోడ్డుపై మట్టి పోయించి రోలర్ తో తొక్కించారు. కాలని వాసులు మాజీ కౌన్సిలర్ శ్రీలత కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మణుగూరు అంబేద్కర్ కూడలిలో సీఐ నాగబాబు వాహనాల తనిఖీ



తొలిఅడుగు, మణుగూరు, జూన్ 11 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో అంబేద్కర్ సెంటర్ ప్రధాన కూడలి నందు వాహనాల తనిఖీలు చేశారు.పలు వాహనాలపత్రాలు పరిశీలించి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ పేపర్స్, హెల్మెంట్ లేకుండా వాహనాలు నడిపిన వారికి చెలానాలు విధించారు. కొన్ని బుల్లెట్ వాహనాలకు సైలెన్సర్ సౌండ్ లను స్వయంగా తానే తనిఖీ చేశారు. ఎక్కువ సౌండ్ వచ్చే విదంగా ఏర్పాటు చేస్తే వాటి సైలెన్సర్ లను తొలగించి పోలీస్ స్టేషన్ కి తరలించారు.పలువురికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేశారు. మద్యం చేవించిన వారికి కోర్ట్ కి రాశారు. ఈ తనిఖీలొ సీఐ నాగబాబు, యస్ ఐ ఎం. మనీషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గొర్ల కాపర్ల అప్తబంధవుడు పెద్దన్న అడ్లూరి

**- మంత్రి గా ప్రమాణ స్వీకారం అనంతరం గొర్రెలు మృతి చెందిన విషయం తెలుసుకున్న వెంటనే బాధితుల పరామర్శ రాష్ట్ర చరిత్ర లో తొలి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

తొలిఅడుగు, ధర్మారం, జూన్ 11: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని ధర్మపురి నియోజక వర్గం ఎమ్మెల్యే మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తన నియోజక వర్గం లో ఏ చిన్న సమస్యలు వున్న వెంటనే అక్కడికి చేరుకొని సమస్యలు పరిష్కారించే వారు ఇటీవల మంత్రి బాధ్యతలు తీసుకున్న. సంతోషం లో వున్న పలువురు అధికారులు కార్యకర్తలు సన్మాన సమావేశలు పెట్టిన వాటన్నిటిని సున్నితంగా తిరస్కరించి తన నియోజక వర్గం లోని ధర్మారం మండలంలోని చామనపల్లి గ్రామంలో దాడి ఐలయ్య,దాడి ఓదలు నిట్టు ముజ్జయ్య, ఆవుల భూమయ్య, నిట్టు మల్లయ్య, బైరా రాయలింగు, కొమ్మ లచ్చయ్య, నిట్టు లచ్చయ్య, గొర్ల కాపరుల 52 గొర్రెలు విద్యుత్ షాక్ తో మృతి చెంద గా జగిత్యాల జిల్లా లో పలు ప్రభుత్వ కార్యకలాపాలలో కార్యకర్త ల సంబరాలలో వున్న రాష్ట్ర చరిత్రలో తొలి సారి గా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్ని వదులు కొని వెంటనే పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను తీసుక్కొని గొర్రెల కాపరుల కుటుంబాన్ని పరామర్శించి వారికి వెంటనే నష్ట పరిహారం అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కోరారు మండలంలోని యాదవులు నాకు కుటుంబ సభ్యులు అని కల్లా కపటం లేని నితి కి నిజాయితీ మారు పేరు అని ఇచ్చిన మాట తప్పని నైజం యాదవులు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరుల కుటుంబ సభ్యులు రెవెన్యూ విద్యుత్ పశు సంవర్ధక అధికారులు, గొర్రెల కాపర్ల సంక్షేమ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# షాక్ ఇచ్చిన పసిడి ధరలు..

## తులం ధర ఎంతకు పెరిగిందంటే..?



తొలిఅడుగు, పుత్తడి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇచ్చాయి. ప్రపంచ మార్కెట్‌లో డిమాండ్ నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ నగరంలో పసిడి ధర భారీగా పెరిగింది. 24 క్యారెట్ల గోల్డ్‌పై రూ.820 పెరిగి తులానికి రూ.98,490కి చేరుకుంది. మరో వైపు 22 క్యారెట్ల గోల్డ్ ధర సైతం రూ.750 పెరిగి తులం ధర రూ.98వేలకు ఎగిసింది. ఆభరణాల వ్యాపారులు, స్టాకిస్టులు భారీగా పసిడిని కొనుగోలు చేయడంతో ధర పెరిగింది. మరో వైపు వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. కిలో ధర రూ.1.07లక్షలు పలుకుతున్నది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 12.09డాలర్లు పెరిగి 3,334.69 డాలర్లకు ఎగిసింది. ప్రపంచ మార్కెట్లలో స్పాట్ వెండి 0.5 శాతం తగ్గి ఔన్సుకు 36.34కి చేరుకుంది. సుంకం అనిశ్చితిపై ఆందోళనలు బంగారానికి డిమాండ్‌ను పెంచాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ సీనియర్ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ (కమోడిటీస్) సౌమిల్ గాంధీ తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను కొనసాగించడానికి ఫెడరల్ కోర్టు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఆందోళన వ్యక్తమవుతున్నాయి. కమోడిటీ మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మధ్యప్రాచ్యంలో పెరుగుతున్న ఘర్షణలతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారం డిమాండ్‌ను పెంచుతున్నాయి. మార్కెట్‌లోని నిపుణుల దృష్టి రాబోయే యూఎస్ వినియోగదారుల ధరల సూచిక డేటాపై ఉందని కొటక్ సెక్యూరిటీస్‌లోని కమోడిటీ రీసెర్చ్ ఏవీపీ కైనత్ చైన్వాలా పేర్కొన్నారు. ద్రవ్య విధాన దృక్పథంపై ఇండెక్స్ మరింత సమాచారాన్ని అందిస్తుందని తెలిపారు. ఇక హైదరాబాద్‌లో ధరలను పరిశీలిస్తే.. 22 క్యారెట్ల గోల్డ్ రూ.90,200 ఉండగా.. 24 క్యారెట్ల పసిడి రూ.98,400 పలుకుతున్నది. ఇక వెండి కిలోకు రూ.1.19లక్షలుగా ఉన్నది.